క్లుప్తంగా

క్షీరాభిషేకం



సంగెం : మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాళీప్రసాదరావు, నాయకులు

సంగెం/గీసుకొండ : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సంగెంలో, గీసుకొండ మండలంలోని ఊకల్ క్రాస్‌రోడ్డులో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు మాట్లాడారు. రానున్న రోజుల్లో పరకాల నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరనుందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గట్టికొప్పుల రాంబాబు, మండల అధ్యక్షులు చంద్రమౌళి, చొక్కం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పగడాల రాజ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, నాయకులు శేషాద్రి, సమ్మిరెడ్డి, రాజు, కొంగర రవికుమార్, ఎంబాడి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



దుగ్గొండి : ఎస్సైగా ములుగు జిల్లా కేంద్రంలో గత నెల 30న ఉద్యోగ విరమణ పొందిన మండలంలోని బంధంపల్లికి చెందిన పోరెడ్డి లక్ష్మారెడ్డిని మండల కేంద్రంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పలువురు శాలువాలు, పూలమాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి గ్రామాభివృద్ధిలో ఎనలేని సేవలు అందించారని అభినందించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, నాయకులు ద్యాగం శివాజీ, కొత్తకొండ రవివర్మ, ఇంగోళి రాజేశ్వర్‌రావు, దంజ్యానాయక్, భరత్‌రెడ్డి, రాజేశ్, సుమంత్, సురేశ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

'సఖి' సేవలపై అవగాహన



రాయపర్తి : మండలంలోని కొండాపురంలో సఖి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్‌లైన్ కేస్ వర్కర్ మౌనిక, ఔట్ రీచ్ వర్కర్ శ్వేత అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వీఓఏ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ

నర్సంపేట : పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల సెమినార్ హాలులో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్‌పై ఉచిత శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ బీ.బీ.షా, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ గోగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని చెప్పారు. ఆంగ్ల భాషా నిపుణుడు హనుమంతరావు స్పీకింగ్ ఫ్లో ప్రాక్టీస్, టంగ్ ట్విస్టర్స్, ఓకల్ కార్డ్ ఎక్సెర్‌సైజులు, తదితరాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘమిత్ర ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అశోక్, సెక్రటరీ కమల్, వైస్ ప్రెసిడెంట్ తోట రవి, జాయింట్ సెక్రటరీ ప్రశాంత్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఖిలా వరంగల్ : ఆన్‌లైన్ సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ.5,300 నగదును స్వాధీనం చేసుకుని నిర్వాహకురాలిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ వివరాలు వెల్లడించారు. వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లేబర్‌కాలనీ ప్రాంతంలోని ప్రతాప్‌నగర్‌లోని ఓ ఇంట్లో గద్దల శ్రీలత రహస్యంగా ఆన్‌లైన్ సట్టా నిర్వహిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్‌కు సమాచారం అందింది. ఈ క్రమంలో ఆయన ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రీలత ఇంటిపై శుక్రవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఈ సందర్భంగా శ్రీలతను అదుపులోకి తీసుకుని ఆమె నుంచి రూ.5,300 నగదుతోపాటు సట్టా స్లిప్పులను స్వాధీనం చేసుకున్నారు. శ్రీలతపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు కేసును అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ మీడియాకు వివరించారు.

రహదారి గుంతలమయం

- రైతులు, గ్రామస్తులకు ఇబ్బందులు
- వానాకాలంలో వాగు దాటడమూ కష్టమే



గుంతలమయంగా మారిన రోడ్డులో నిలిచిన నీరు

నర్సంపేట రూరల్ : నర్సంపేట నుంచి పెద్దమ్మగడ్డ, మనుబోతులగడ్డ రోడ్డుకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ఈ రహదారిపై జాలుబంధం, పస్సునూరు, పాకాల వాగు, తుంగబంధం కాల్వల కింద పొలాలుండడంతో ఎక్కువగా రైతులు రాకపోకలు సాగిస్తారు. రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో రైతులు, రైతు కూలీలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నర్సంపేటలోని సర్వాపురం శివారు నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ఉన్న ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డ, మనుబోతులగడ్డ రోడ్డు వరకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు రెండు మండలాల ప్రజల రాకపోకలకు కీలకం. రైతులు ఎరువులతో ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు చోట్ల రైతులు సొంత డబ్బుతో గుంతలను పూడ్చుకున్న పరిస్థితి నెలకొంది.

పాకాల వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే సరి..

నర్సంపేట నుంచి పెద్దమగడ్డ, మనుబోతులగడ్డ రోడ్డుకు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. అలాగే వర్షాకాలంలో ఈ రోడ్డుపై పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షాకాలంలో వాగు దాటడం కష్టం. ఈ క్రమంలో రైతులు, కూలీలు నర్సంపేట నుంచి అశోక్‌నగర్ మీదుగా పెద్దమ్మగడ్డ రోడ్డుకు తిరిగి రావాల్సి వస్తోంది. వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే తమ కష్టాలు తీరుతాయని రెండు మండలాల ప్రజలు, రైతులు ఆశిస్తున్నారు.

ప్రమాదాల బారిన పడుతున్నాం



నర్సంపేట నుంచి బండ్లబాటలో వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనాలపై ఎరువులు, పురుగు మందుల బస్తాలు తీసుకెళ్లే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నాం. రాకపోకలు చాలా కష్టంగా మారాయి. పొలాలకు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంది. బీటీ రోడ్డు నిర్మిస్తేనే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది.

\- లక్ష్మయ్య, రైతు

పాకాల వాగుపై బ్రిడ్జి నిర్మించాలి



ఏటా వర్షాకాలంలో పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగు దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వాగు దాటి పొలాలకు వెళ్లాలంటే అశోక్‌నగర్ మీదుగా చుట్టు తిరిగి రావాల్సి వస్తోంది. వాగుపై బ్రిడ్జి నిర్మించాలి. తద్వారానే రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయి. ఎమ్మెల్యే, అధికారులు చొరవ తీసుకోవాలి.

\- బొట్ల రాజు, రైతు

ఈ రోడ్డు పక్కనే నర్సంపేటలోని కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రి, వైద్య కళాశాల ఉన్నాయి. సీసీ రోడ్డు నిర్మించడంతోపాటు పాకాల వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆయిల్‌పామ్ సాగులో అవగాహన కీలకం



వర్ధన్నపేట : ఆయిల్‌పామ్ పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఓ అరుణ

- ఉద్యాన శాఖ అధికారి అరుణ

వర్ధన్నపేట : ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే అవగాహన కీలకమని మండల ఉద్యాన శాఖ అధికారి అరుణ తెలిపారు. మండలంలోని నల్లబెల్లిలో రైతు సామంతుల సాంబయ్యకు చెందిన ఆయిల్‌పామ్ వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ, రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆయిల్‌పామ్ పంట సాగు చేస్తున్న రైతులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యంపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నీటి పారుదల, చీడపీడలపై వివరించారు. రెండేళ్ల కోసారి ఆయిల్‌పామ్ మొక్కల చుట్టూ జనుము వేసి పూతదశలో మొదళ్లలో వేయాలని సూచించారు. సేల్ పాయింట్, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది పంట ఉత్పత్తి మొదలవుతోందని వివరించారు. 2024–25 సంవత్సరానికి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు చెప్పారు. డ్రిప్, మొక్కలకు సబ్సిడీ ఇస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో ఆయిల్ ఫీల్డ్ అధికారి దేవరాజ్, స్థానిక ఏఓ విజయకుమార్, ఏఈఓ శిరీష, తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : అవగాహన కల్పిస్తున్న అధికారులు

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్‌లో రైతు అక్కల సంపత్‌రావు పొలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి తరుణ్ మాట్లాడారు. కార్యక్రమంలో జైన్ ఇరిగేషన్ ఇంజనీర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ రిషి, తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నర్సంపేట : అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం రాత్రి చోటు చేసుకున్న గాలివానా బీభత్సానికి కోత దశలో ఉన్న వరి, ఇతర పంటలు నేలమట్టం అయ్యాయని తెలిపారు. నష్టం రైతులను మానసికంగా కుంగదీసిందని ఆందోళన వెలిబుచ్చారు. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ చేసిన ధాన్యం తడిచిందని చెప్పారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయడంతోపాటు బాధిత రైతులకు రైతులకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖానాపురం మండలంలో సుమారు 10 రోజుల క్రితం కురిసిన వర్షానికి జరిగిన పంట నష్టాన్ని తాము పరిశీలించి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని తెలిపారు. పార్టీ నాయకులు నియోజకవర్గంలో పంట నష్టాన్ని పరిశీలించి రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు.

గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్ట్



నల్లబెల్లి : పోలీసులు గంజాయిను పట్టుకుని ఒకరిని అరెస్టు చేశారు. వివరాలిలా.. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా సోమ్లాతండాకు చెందిన బానోత్ తులసి బాయి పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పోలీసులు ఆమెను పట్టుకుని సుమారు రూ.15 వేల విలువైన ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తులసి ఒరిస్సా నుంచి కొనుగోలు చేసి మొగిలిచర్లకు తరలిస్తున్న క్రమంలో స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఆర్ఐ కార్తీక్ పంచనామా నిర్వహించగా నిందితురాలిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తనిఖీలో పోలీసు సిబ్బంది వేణు, విజయ్, రేవంత్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాలకు ప్రభుత్వ ప్రాధాన్యం

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సన్నెబోయిన రమేశ్ యాదవ్ తెలిపారు. చెన్నారావుపేటలో చేపట్టిన గొల్ల కురుమ సంఘ భవనం, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రూ.10 లక్షల వ్యయంతో మంజూరు చేసిన భవన నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు, నాయకులు కుండె కట్టయ్య, రుద్రమచారి, మంగ సదయ్య, హంస విజేందర్, సలేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రమేశ్ యాదవ్

తాలు పట్టే యంత్రాలపై నీలినీడలు..!

పర్వతగిరి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన తాలు పట్టే యంత్రాలపై నీలినీడలు అలుముకున్నాయి. అవి పని చేస్తున్నాయా? అని పలువురు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సదరు యంత్రాలతో రైతులు తాలు పట్టినా రైస్ మిల్లర్లు తాలు సరిగా తీయడం లేదని, ప్రభుత్వం 41 కిలోల చొప్పున మిల్లర్లకు ధాన్యం అప్పజెప్పాలని ప్రకటించినా రైస్ మిల్లర్లు తరుగు పేరుతో 42 కిలోలు ధాన్యం తీసుకుంటుండడం గమనార్హం. ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తాలు పట్టే యంత్రాల పనితీరుతోపాటు మిల్లర్లు తరుగు పేరుతో 42 కిలోల చొప్పున తీసుకుంటుండడంపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



కొనుగోలు కేంద్రంలో తాలు పడుతున్న యంత్రం

నీళ్లు రావడం లేదని ఆందోళన



గూడూరు : మండలంలోని గుండెంగ, శివారు అజ్మీరతండా, దస్రుతండాలకు నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే చేతిపంపులో నీరు రాకపోవడంతో శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన వ్యక్తం చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్

దామెర : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్ తెలిపారు. మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్–ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ శుక్రవారం నిర్వహించగా పోలీసు శాఖ ప్రెస్ జట్టుపై విజయం సాధించింది. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్, ప్రెస్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. వాటిని సమానంగా స్వీకరించాలని చెప్పారు. అనంతరం విలేకరులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల ఏసీపీ సతీశ్ బాబు మాట్లాడారు. విలేకరులు, యువత క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమంలో శాయంపేట సీఐ రంజిత్‌రావు, దామెర ఎస్సై కొంక అశోక్, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్

కూలీలకు ఎక్కువ పని రోజులు కల్పించాలి



ఆత్మకూరు : ఉపాధి కూలీలకు ఎక్కువ పని రోజులు కల్పించాలని అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాల ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025–26 సంవత్సరం లక్ష్యాలపై చర్చించారు. తక్కువ ప్రగతి ఉన్న గ్రామాలకు క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి హామీ పనికి వచ్చేలా చూడాలని, రూ.307 కూలీ గిట్టుబాటు అయ్యేలా కొలతలు ఇచ్చి పని చేయించాల, నర్సరీలలో మొక్కల సంరక్షణపై శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు శ్రీనివాస్‌రెడ్డి, ఫణిచంద్ర, కల్పన, ఏపీఓలు రాజిరెడ్డి, శారద, ఈసీలు శ్రీధర్, రాము, రమేశ్, రాజేశ్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వర్ధన్నపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటయ్య

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

వర్ధన్నపేట : రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య తెలిపారు. మండలంలోని కుమ్మరిగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 41 కేజీల మాత్రమే సంచులు కాంటా వేయాలని నిర్వాహకులకు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు వెంకన్న, గజ్జెల సదయ్య, కట్ట వెంకటయ్య, యాకాంతం, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని పెద్దకొర్పోలులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, పార్టీ పట్టణ, గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, భీమన్న, ఇన్‌చార్జ్ ఏపీఎం రవి, సీసీ వెంకట్, ఏఈఓ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీర దంజ్యానాయక్‌తో కలిసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, గ్రామైఖ్య సంఘం బాధ్యులు నాతి శ్రీదేవి, ఇనుగాల లక్ష్మి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : పెద్దకొర్పోలులో..



దుగ్గొండి : నాచినపల్లిలో..

నల్లబెల్లి : మండలంలోని రాంపూర్, మేడపల్లి, నల్లబెల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు, పరదాలు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. కార్యక్రమాల్లో ఏపీఎం సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని మొండ్రాయిలో కొనుగోలు కేంద్రాన్ని ఊకల్ సొసైటీ చైర్మన్ బి.రమేశ్ ప్రారంభించి మాట్లాడారు. దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కల్యాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగరాజు, నర్సింహనాయక్, నిమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణారావు, సీఈఓ రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షకు పాల్పడితే కఠిన చర్యలు

- తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్‌నాయక్

రాయపర్తి : కులవివక్ష పాల్పడితే బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్‌నాయక్ అన్నారు. మండలంలోని కొత్తూరులో పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా ఇటీవల కులవివక్ష చోటు చేసుకున్న క్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో తహసీల్దార్, ఎంపీడీఓ మాట్లాడారు. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతోందని తెలిపారు. ప్రజలందరూ సమానమేనని చెప్పారు. కులాంతర వివాహాలను స్వాగతించాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటి జీవించి జీవితంలో ఉన్నతి సాధించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారు కందికట్ల విజయ్ మాట్లాడారు. దళితులకు 6.36 ఎకరాల భూమిలో గతంలో ప్రభుత్వం పట్టాలివ్వగా సదరు ప్రదేశంలో నీరు నిల్వడంతో చేపలు పట్టుకునేందుకు ముదిరాజ్ కులస్తులకు కోర్టు హక్కు కల్పించిన క్రమంలో రీసర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై శ్రవణ్‌కుమార్, గిర్దావర్లు చంద్రమోహన్, సంధ్యారాణి, ఎమ్మార్పీఎస్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మహేందర్, మండల అధ్యక్షుడు జంపయ్య, నాయకులు ఐత రాజు, ఐత రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థులను, హెచ్ఎంను సన్మానిస్తున్న సభ్యులు కుమారస్వామి, తదితరులు

- జెడ్పీ హైస్కూల్ వజ్రోత్సవ కమిటీ సభ్యులు

వర్ధన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇల్లంద జెడ్పీ హైస్కూల్ వజ్రోత్సవ కమిటీ సభ్యులు మోడెం కుమారస్వామి, రాయపురం కుమారస్వామి తెలిపారు. మండలంలోని ఆ స్కూల్‌లో 540 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన దోర్నం వర్షితతోపాటు అత్యధిక మార్కులు సాధించిన మరో నలుగురు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను, హెచ్ఎం కృష్ణను స్కూల్ ఆవరణలో కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సభ్యుం మోడెం కుమారస్వామి, రాయపురం కుమారస్వామి మాట్లాడారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధించారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, కమిటీ సభ్యులు పెంచాల కుమారస్వామి, గుంటి కుమారస్వామి, కవిరాజు, నాగరాజు, జోగుల సంపత్, సట్ల చంద్రమౌళి, మహంత్, అజయ్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

మామునూరు : ధాన్యం, యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ తెలిపారు. మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో శివనగర్ ప్రజాపతి బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో పోలీసులకు మానసిక ప్రశాంతతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూజ మాట్లాడారు. అనంతరం ప్రజాపిత బ్రహ్మకుమారికి ప్రిన్సిపాల్ పూజ మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో పీటీసీ అధికారులు, పీఆర్ఓ రామాచారి పాల్గొన్నారు.